# యువకుడి అదృశ్యం కేసు నమోదు

**చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి వెల్లడి**

**చేవెళ్ళ, మార్చి 7, ప్రభాతవార్త :**
ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం హీర్ సింగ్ చేవెళ్లలో ఫైవుడ్ దుకాణంను నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడని, రాందేవ్ ప్లైవుడ్ దుకాణంలో గత మూడు నెలల నుండి జస్వంత్ సింగ్ పని చేస్తున్నాడని తెలిపారు. ఈ నెల 6వ తేదిన సాయంత్రం 4 గంటలకు రూంకి వెల్లి పోయాడని తెలిపారు.

హీర్ సింగ్ తన దుకాణంలో పని ముగించుకుని రూంకి వెల్లి చూడగా కనిపించలేదని, పోన్ చేస్తే స్వీచ్ ఆఫ్ వచ్చింని, అతని కోసం వెతికి కనిపించకపోవడంతో శుక్రవారం పిర్యాదు చేశారని తెలిపారు. హీర్ సింగ్ పిర్యాదు మెరకు కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# అనుమతి లేకుండా డిజె :రూ.18వేల జరిమానా

**చేవెళ్ల జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.దీరజ్ తీర్పు**

**చేవెళ్ళ, మార్చి 7, ప్రభాతవార్త :**
అనుమతి లేకండా డిజె పెట్టినందుకు ఇరువురికి 18 వెయిల రూపాయల జరిమాన, జరిమాన కట్టని పక్ష్యంలో ఏడు రోజుల జైలు శిక్షను చేవెళ్ల జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.దీరజ్ విధించారు. చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం ఈ నెల 4వ తేదిన చేవెళ్లకు చేందిన క్రిష్ణా నాయక్, డిజె అపరేటర్ హరిశ్వర్, శివల మిద కెసును నమోదు చేశామని తెలిపారు. అనుమతి లేకండా ఫంక్షన్‌లో డిజె పెట్టినందుకు ముగ్గురిపైన కెసు నమోదు చేసి రిమాండ్ తరలించగా ఇరువురికి ఆరు వెయిల చోప్పున ముగ్గురికి 18 వేయి రూపయాలను జరిమాన విదించారని తెలిపారు.

జరిమాన కట్టని పక్ష్యంలో ఏడు రోజుల జైలు శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారని తెలిపారు. అనుమతి లేకుండా డిజెను పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెపారు.

# నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




హకీంపేట రైతులకు నష్ట పరిహారం చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, మార్చి7, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేటకు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్ లతో కలిసి నష్టపరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 24 మంది రైతులు 32 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్కుకు వారి భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కుకు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద రూ.6.44 కోట్లు చెక్కులను కలెక్టర్ అందజేశారు.

### సాధికారత సాధించినప్పుడే

# నిజమైన మహిళా దినోత్సవం

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మార్చి 7 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాయా గ్రహాలు ఉన్నాయని, భూమిపైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందన్నారు. ఆడ, మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం, స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడేద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని, కటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నేటికి మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అబ్బాయిలను అమ్మాయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతి పలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పనిచేస్తున్నారని, అందరూ బాగా పనిచేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైనా ఉందని వెల్లడించారు. మహిళలు ఏదైనా సాధించగలరని పేర్కొన్నారు.

# మహిళా ఉద్యోగులకు సన్మానం

**కలెక్టరేట్‌లో మహిళా అధికారులను, మహిళా సిబ్బందికి సన్మానం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7, ప్రభాతవార్త:**
ప్రపంచ మహిళా దినోత్సవాన్ని (8న) పురస్కరించుకుని ముందస్తుగానే మహిళా అధికారులకు, మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు, వేడుకలను ఘనంగ నిర్వహించి సన్మానించి సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నారు. శనివారం జరగనున్న ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగానే మహిళా ఉద్యోగులను సన్మానించారు. సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగ మహిళలు తమ సత్తాను చాటుతూ అన్ని రంగాల్లోనూ ముందంజలో నిలుస్తున్నారు. విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, వ్యాపార రంగాల్లోనూ ముందంజలో రాణిస్తూ ఉన్నారు. ప్రభుత్వాలు కూడ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ ఉన్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టిజిఓఎస్) ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను ప్రోత్సహించటానికి ముందస్తుగానే క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసి ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారిని ఘనంగ సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు పాల్గొని ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు వారికి తెలుపటం జరిగింది. మహిళా ఉద్యోగులను ప్రోత్సహించటానికి వారికి క్యారంబోర్డు, కుర్చీల ఆట, చెస్, లేమన్ అండ్ స్పూన్, వివిధ పోటీలను మహిళలకు నిర్వహించటంతో వారు ఉత్సాహంగ పాల్గొన్నారు. అదే విధంగ పాటలు పాడుతూ, ఉత్సాహంతో నృత్యాలు డ్యాన్సులతో సంతోషాలను వెలిబుచ్చారు. క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి డిఆర్ఓ హరిప్రియ బహుమతులను ప్రధానం చేశారు. జిల్లా టిజిఓ అధ్యక్షులు వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కురుమూర్తి, ఉపాధ్యక్షులు విజయకుమారిల సమక్షంలో కార్యక్రమం కొనసాగింది. ఈ వేడుకల్లో జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక, బిసి సంక్షేమ అధికారి ఝాన్సీ రాణి, క్రీడలు, యువజన సర్వీసుల అధికారి గోపాల్‌రావు, ఎల్‌డిఎం శివప్రసాద్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని వారిని అభినందించటం జరిగింది. మహిళలు కుటుంబంలో తమ పాత్ర పోషిస్తూనే అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని డిఆర్ఓ హరిప్రియ పేర్కొనటం జరిగింది. మహిళా ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించిన టిజిఓఎస్ వారిని

# మహిళలు వారి హక్కులపై అవగాహనతో ఉండాలి

## ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 07, ప్రభాతవార్త:**
మహిళలను ఆసక్తిఉన్నరంగాల్లోప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అది. రోహి స్తారని ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తాజ్వాలఅన్నారు.
అంతర్జాతీయమహిళాదినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో టీజిఓ జిల్లా కమిటీ, మహిళా, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, మహిళలు సమాజం పట్ల అవగాహనతోపాటు వారి హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యను అభ్యసించడంతోపాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. సామాజిక మాధ్యమాలవల్ల మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తోటి వారిని, కుటుంబాలలో మంచి మార్పులు తీసుకొచ్చే విధంగా మసలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా చిన్ననాటి నుండి అమ్మాయిలను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, నా జీవితంలో మొదటి గురువు తన తల్లి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన విధంగా సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలని కలెక్టర్ తెలిపారు. మగవారి విజయం వెనక మహిళల సహకారం తప్పక ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలో మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధి పట్ల ఉన్న అంకితభావానికి గర్విస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి, వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టర్ సిసి నరేందర్, డిపిఆర్ఓ సిబ్బంది సతీష్ కుమార్ లతోపాటుగావివిధశాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు. బొంరాస్‌పేట్ ఆశ్రమ పాఠశాల మహిళల ఉపాధ్యాయులుచేసిన బంజారన ృత్యం, భరతనాట్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. మహిళా దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేష్, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.
అనంతరంక్రీడల్లో ఉత్తమప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారులకు, కలెక్టరేట్, మున్సిపల్, రెవెన్యూ, విద్య, వైద్య, పోలీస్ మహిళా సిబ్బంది, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అందజేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన రంగోలి, మ్యూజికల్ చైర్, చెస్ పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.



మహిళలకు బహుమతులు అందజేస్తున్న బ్యాట్మెంటన్ క్రీడాకారిని గుత్తా జ్వాల

# లక్షల్లో దరఖాస్తులు..వేలల్లో మంజూరు

**జిల్లాలో సుమారు 5లక్షలకుపైగా రేషన్ కార్డు అర్జీలు**
**సర్కిల్ కార్యాయాల్లో దరఖాస్తుల అందజేత**
**ఇంకా కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ**

**రంగారెడ్డి అర్బన్, మార్చి07, ప్రభాతవార్త:-**
జిల్లా వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులకోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు నమోదు చేసి వాటి ప్రతులను సివిల్ సప్లయ్ సర్కిర్ కార్యాలయంలో సమర్పిస్తున్నారు. గత కొంది రోజుల వ్యవధిలోనే సుమారు ఐదు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో జిల్లా పౌరసరఫరాల పరిధిలోని అన్ని మండలలో 581993దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. అధికారికంగా గత నాలుగేళ్లుగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ లేకుండా పోయింది. తాజాగా దరఖాస్తుల స్వీకరణకు అదేశాలు కావడంతో రేషన్ కార్డులు లేని నిరుపేదలు మీ సేవ కేంద్రాలక్యూ కడుతూన్నారు.

**ప్రజా పాలనలో...**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నిర్వహించిన ప్రజాపాలనలో పేద కుటుంబాల నుంచి పెద్ద ఎత్తున కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చి చేరాయి. వాస్తవంగా అధికారికంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ లేనప్పటికీ పేద కుటుంబాలు ఆరు గ్యారంటీల పథకాలతో పాటు ప్రత్యేకంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ప్రభుత్వం కూడా వాటిని ఆఫ్లైన్లోనే స్వీకరించింది. వాటిని మాత్రం ఆన్లైన్లో నమోదు చేయలేదు. అనంతరం ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో రేషన్ కార్డులు లేని కుటుంబాలను గుర్తించి విచారణ జరిపింది. వార్డు, గ్రామ సభలు ఏర్పాటు చేసి జాబితా ప్రకటిస్తామని ప్రకటించినప్పటికీ.. తీవ్ర వ్యతిరేకత రావడంతో తిరిగి ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తుల స్వీకరణకు సిద్ధమైంది. రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కోసం ఈపీడీఎస్ ఎఫ్ఎస్సీ ఆన్లైన్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. నిరంతర ప్రక్రియ అంటూ ఆదిలో వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లే క్షేత్ర స్థాయి విచారణ జరిపి మంజూరు చేస్తూ వచ్చింది. కార్డుల సంఖ్య పెరిగిపోతుండటంతో మంజూరును నిలిపివేస్తూ దరఖాస్తులు మాత్రం స్వీకరిస్తూ వచ్చింది. దరఖాస్తుల పెండెన్సీ పెరిగిపోవడంతో 2021లో కొత్త వాటి స్వీకరణ ప్రక్రియను నిలిపివేసింది. అప్పటి వరకు వచన వాటిని 360 డిగ్రీల్లో పరిశీలించి అర్హత గల కుటుంబాలకు కార్డులు మంజూరు చేసింది. అప్పట్లో మొతం దాదాపు 60 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. ఆన్లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల చేసుకునే వెసులుబాటు లేకుండాపోయింది.

**మండలవారిగా దరఖాస్తులు...మంజూరు..**
అబ్దులపూర్‌మెట్టు మండలంలో31255 దరఖాస్తులు రాగా 2470 కార్డులు మంజూరు చేశారు, ఆమన్‌గల్లు మండలంలో9699దరఖాస్తులు340 మంజూరు. బాలపూర్ 27156 దరఖాస్తులుంాగా2520 కార్డులు మంజూరు చేశారు. చేవేళ్ల మండలంలో16753 దరఖాస్తులు రాగా 753 మంజూరు చేశారు. చౌదరిగూడెం మండలంలో8258 దరఖాస్తులు రాగా398 కార్డులు జారి చేశారు. ఫారుక్‌నగర్ మండలంలో 29288 దరఖాస్తులు రాగా1394 కార్డులు జారి చేశారు. గండిపేట్ మండలంలో18603 దరఖాస్తులకు 1475 కార్డులు జారి చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలో19312 దరఖాస్తులు చేసుకొగా915 రేషన్ కార్డులు మంజూరు చేశారు. కడ్తాల్ మండలంలో10322 దరఖాస్తులు రాగా412 కార్డులు జారి చేశారు. కందుకూరు మండలంలో 15580 దరఖాస్తులు చేసుకొగా836 కార్డు మంజూరు చేసి జారి చేశారు. కేశంపేట మండలంలో12765 దరఖాస్తులుకు గాను 746మంజూరు చేశారు. కొందుర్గ మండలంలో7977 దరఖాస్తులకు476 మంజూరు చేశారు. కొతూరు మండలంలో8684 దరఖాస్తులకు గాను507 కార్డులు మంజూరు చేశారు. మాడ్గుల మండలంలో 14740 దరఖాస్తులకు గాను 773 కార్డు జారి చేశారు. మహేశ్వరం మండలంలో18849 దరఖాస్తులు రాగా 1035 రేషన్‌కార్డులు జారి చేశారు. మంచాల మండలంలో13509గాను428మంజూరు చేశారు. మోహినాబాద్ మండలంలో16364గాను1150 కార్డులు జారి చేశారు. నందిగామ మండలంలో8237 దరఖాస్తులు చేసుకొగా426 కార్డు జారి చేశారు. షాబాద్‌లో15130గాను610 మంజూరు చేశారు. శంషాబాద్ మండలంలో23945 దరఖాస్తూలకు గాను1348 కార్డు జారి చేశారు. శంకర్‌పల్లి మండలంలో 18378 గాను 884 కార్డు మంజూరు చేశారు. తలకొండపల్లి మండలంలో 12839 దరఖాస్తులకు గాను 658 కార్డు జారి చేశారు. యాచారం మండలంలో14224 దరఖాస్తులకు గాను 817 కార్డులు జారి చేశారు.

## వివాదంలో జహంగీర్ పీర్ దర్గా టెండర్

**కొత్తూర్, మార్చి7, ప్రభాతవార్త:**
హజరత్ జహంగీర్ పీర్ దర్గా(జేపీ దర్గా) టెండర్ ప్రక్రియ పెద్ద చర్చనీయాంశంగా మారింది. వక్ఫ్ బోర్డు ఈసారి టెండర్ విలువను ఏకంగా రూ.4కోట్లకు పెంచడంభక్తులు, స్థానికుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. మార్చిన 7న టెండర్ నిర్వహిం చాలని బోర్డు ప్రకటించగా, కొన్ని వస్తువులు అనవసరంగా చేర్చడంతో హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది.

**హైకోర్టు ఆదేశాలు....**
సయ్యద్ మసూద్ అలీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు హుండీలు, బందీష్, నజరేన్వాజ్, గిలాఫ్ చాదర్, చిరాగ్ గల వంటి వస్తువులఎపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వాటినిని టెండర్ నుంచి తొలగించాలని ఆదేశించింది. అయినప్పటికి, మార్చి 7న టెండర్ అనుకున్న ప్రకారం జరగనుంది.

**భక్తుల ఆందోళన....**
గతంలో రూ.1.5కోట్లకు టెండర్ కుదురుగా, ఇప్పుడు రూ.4కోట్లు పెంచడం ఏ మేరకు సమంజసం అనే ప్రశ్నలు వస్తున్నాయి. భక్తుల నుంచి అధికంగా వసూలు చేసేందుకు వ్యాపార దృష్టితో టెండర్లు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దర్గా పవిత్రత కాపాడాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వంపై విమర్శలు....**
కొన్నిస్వార్థపరుల ప్రయోజనాల కోసం టెండర్ గేమ్ జరుగుతోందా? దర్గా ఆదాయం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకకుందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాలను పాటించి టెండర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.



జహంగీర్ పీర్ దర్గా

# అధ్యక్ష పదవి కోసం ఆశావాహుల ఎదురుచూపులు

**జోడు పదవుల్లో కొనసాగుతున్న ఎంసిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్**

**శామీర్‌పేట, మార్చి 7, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం పలువురు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆశాభావంలో పడ్డారు. మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న బి.నర్సింలుయాదవ్ గత మూడు నెలల క్రితం మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులై ఆ పదవిలో కొనసాగుతూ ఉన్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆశిస్తున్నారు. అయితే మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ కూడ రెండు (జోడు) పదవుల్లో కొనసాగటం ఇబ్బందిగానే ఉందని అయితే మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించే వరకు కొనసాగాలని సూచించటంతోనే తాను కొనసాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జోడు పదవులు ఇబ్బందికరమేనని, మరో నాయకునికి అవకాశం ఇస్తే పూర్తి స్థాయి పార్టీకి సమయం కేటాయించే అవకాశం ఉంటుందని కూడ ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా కొత్త వారిని నియమిస్తారా లేక జిల్లా వ్యాప్తంగ అన్ని మండలాలతో పాటు ఎన్నికల సమయం వరకు కొనసాగిస్తారా అనేది తెలియాల్సి ఉందని చెప్పవచ్చు. టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి విషయంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులు కలిసి సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పార్టీ నాయకుల నుంచి విశ్వసనీయంగ తెలుస్తుంది.
అయితే మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షపదవి ఖాళీ అయితే మాత్రం మూడుచింతలపల్లి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పలువురు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. ఎంసిపల్లి మాజీ వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జగ్గంగూడ మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి, ఉద్దెమర్రి గ్రామ మాజీ సర్పంచు డి.వెంకటేశ, మండల నాయకులు బి.జగన్నాథం, కొల్తూర్ గ్రామ మాజీ ఉపసర్పంచు జైపాల్‌రెడ్డి, ఎంసిపల్లి మాజీ ఉపసర్పంచు వెంకటరాంరెడ్డి, లతో పాటు మరి కొందరు నాయకులు కూడ అధ్యక్ష పదవిపై దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో మరొకరిని నియమిస్తారా లేక ప్రస్తుతం పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్న మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌నే కొన్నాళ్ల పాటు కొనసాగిస్తారా అనేది వేచి చూడాల్సిందే మరీ.. ఎంసిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి విషయం మండలంలోనూ ప్రతి సమావేశంలోనూ చర్చనీయాంశంగ మారుతోంది. అయితే మండలంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ధీటుగా ఉండే అభ్యర్థిని, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే సీనియర్ నాయకున్ని గుర్తించి నియమించవచ్చని కూడ సమాచారం. దిఅయితే మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ ఆ నలుగురు నియోజకవర్గ ముఖ్య నాయకులు టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు చర్చించి కూడ మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కొత్త వారిని నియమించే విషయంపై త్వరలో వారు చర్చించవచ్చని కూడ తెలుస్తుంది.


మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి :ఎంఈవో

**అక్కన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త :** మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి రంగనాయక్ అన్నారు. శుక్రవారం మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలకు న్యాయ సేవలు 100 శాతం ఉచితంగా లభిస్తాయని ఇందుకోసం 15100కు ఫోన్‌చేసి సలహాలు తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది : సిఐ


మాట్లాడుతున్న సిఐ కోండ్ర శ్రీనివాస్

**హుస్నాబాద్ రూరల్, మార్చి 7, ప్రభాతవార్త :** జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని సీఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అమ్మాయిలు ఆకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. లోన్ యాప్స్ ద్వారా లోన్లు తీసుకోవద్దని, బెట్టింగులు, మద్యపానం, దూమపానం, గంజాయిలాంటి వ్యసనాలు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మహిళలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 100, 8712667434 నంబర్లకు సంప్రదించి పోలీసుల సహకారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీణచందన, షీటీమ్ బృంధం సదయ్య, ప్రశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ ఇన్‌చార్జి ఫోటో మార్ఫింగ్ చేసి
## తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణపై సోషల్ మీడియాలో ఫోటో మార్ఫింగ్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు నియోజకవర్గంలోని వన్ టౌన్, టూటౌన్, త్రీటౌన్, చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. పూజల హరికృష్ణ ఫోటో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. హరికృష్ణను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోటో మార్ఫింగ్ చేసినవారికి గుణపాఠం తప్పదన్నారు. ఆయా కార్యక్రమాలల్లో నాయకులు యాదగిరి, పాండు, కలీం, లక్ష్మీ, వనజ, రాజిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజు, రాకేష్ పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

**15 రోజుల ఆదాయం రూ.69,11,633 నగదు**


హుండీలు లెక్కిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మార్చి 7, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి 15 రోజుల హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. 15 రోజల హుండీల ఆదాయం రూ.69,11,633 నగదు, 46 గ్రాముల మిశ్రమ బంగారం, 5 కిలలో మిశ్రమ వెండి 14 విదేశీ కరెన్సీ నోట్లు, 15 క్వింటాళ్ల మిశ్రమ బియ్యం వచ్చినట్లు ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు. హుండీ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి సేవ సభ్యులు, మెదక్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఎఈవో బుద్ది శ్రీనివాస్, ధర్మకర్తలు కాయిత మోహన్‌రెడ్డి, వలాద్రి అంజిరెడ్డి, చిగిరి కొమురయ్య, లింగంపల్లి శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, అర్చకులు, టిజిబి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాలపల్లిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం : సిఐ

**ధూళిమిట్ట, మార్చి 7, ప్రభాతవార్త :** మండలంలోని జాలపల్లి గ్రామంలో కొంత మంది వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఎన్నిసార్లు హెచ్చరించిన వారి తీరు మార్చుకోవడంలేదని అందుకు గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. గురువారం రాత్రి చేర్యాల సిఐ శ్రీను, మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు నాటక రూపంలో కనువిప్పు కార్యక్రమం ద్వారా జాలపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మూఢ నమ్మకాలను నమ్మొద్దని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎక్కడైన చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాం సుందర్, ప్రసాద్, కనకయ్య, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐ శ్రీను

# ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లను బలోపేతం చేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**హుస్నాబాద్ రూరల్/అక్కన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త :** అక్కన్నపేటలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లను బలోపేతం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సీఈవో, డైరెక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌బివోల వ్యాపార లావాదేవీలు బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశారు.

మార్కెట్ సౌకర్యా లను అందించుటకు క్రిస్టి కల్ప ఫౌండేషన్ వారి పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు ఏ పంటలు సాగు చేస్తున్నారని తెలుసు కోవడంతోపాటు మార్కెట్ విలువ అక్కడ వాతావర ణం పండించాల్సిన పంటలు వాటి ఎగుమతుల కోసం అవగాహన కల్పించారు. ప్రసిద్ధ ఎఫ్‌బివోలు అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.



ఆర్డీవోతో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

**విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చదువుకోవాలి...**

పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా చదువుకోవడంతో పాటు వచ్చే పరీక్షలలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించుకోవాలని కలెక్టర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంతకపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్మాణ్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. పనులు దాదాపు పూర్తి కావచ్చాయని 21 కంప్యూటర్లు పాఠశాలలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అనంతరం పదవతరగతి విద్యార్థులతో మాట్లాడారు. జీవితంలో పదవ తరగతి ఒక పునాది రాయి అని, మంచి మార్కులు సాధిస్తే మంచి జీవితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపిడివో జయరాం, మండల వ్యవసాయశాఖ అధికారి తస్లీమాసుల్తానా బేగం ఉన్నారు.

**హుస్నాబాద్ సమీకృత భవన సముదాయంలో....**

హుస్నాబాద్‌లోని సమీకృత భవన సముదాయంలో కలెక్టర్ మనుచౌదరి హుస్నాబాద్, కోహెడ మండలాలతోపాటు రంగనాయక్‌సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్‌ల కాలువల భూసేకరణ పనులు, జాతీయ రహదారి పనులు ఆగిన చోట భూసేకరణతో పాటు హుస్నాబాద్‌లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాలు, భూసేకరణ గురించి ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు.


భోజనాల నాణ్యతను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

## విద్యార్థులకు మంచి భోజనం అందించాలి

### సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

**హుస్నాబాద్ రూరల్, మార్చి 7, ప్రభాతవార్త :** వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వారికి ఏ రకమైన భోజనం అందిస్తున్నారని మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేనా అని ఆరా తీశారు. వంట గదిని సందర్శించి వంట సామాగ్రి, భోజనాల నాణ్యతలను పరిశీలించడంతో పాటు విద్యార్థుల విశ్రాంతి గృహాన్ని పరిశీలించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులు పరీక్షలు ఎలా రాసారని తర్వాత వారు ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఎలా ఉందని వారితో వ్యవహరిస్తున్న తీరు పాఠాలు చెబుతున్న తీరు ఎలా ఉందని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహసీల్దార్ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ ఉన్నారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత : హెచ్‌ఎం

**కొండపాక, మార్చి 7, ప్రభాతవార్త :** యోగా ద్వారా మానసిక ప్రశాంతత పెరిగి వత్తిడి తగ్గుతుందని హెచ్‌ఎం విఠల్ నాయక్ అన్నారు. శుక్రవారం కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో ఇషా పౌండేషన్ అధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాభ్యాసంచేసి ప్రశాంతంగా ఉండాలని సూచించారు. యోగాను ప్రతిరోజు చేయడంవల్ల శారీరక, మానసిక అరోగ్యం మెరుగుపడదంతో పాటు అత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. పాఠశాలలో యోగ తరగతులను ప్రారంభించినందుకు వారికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**కొండపాక, మార్చి 7, ప్రభాతవార్త :** స్వయం పరిపాలన వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చునని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, లకుడారం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అధికారులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హెచ్‌ఎంగా హారిక, ఎంఈఓగా అవంతి, డిఈఓగా లోకేష్, మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. హెచ్‌ఎం ఇందిర, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, స్వరూప రాణి, కె.రామచంద్రం, శంకరయ్య, నాగరాణి, ప్రియ పాల్గొన్నారు. అదే విధంగా కొండపాక మండల పరిధిలోని దమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డిఈఓగా వెలికట్టె నక్షత్ర, ఎంఈఓగా తోకల దిలిప్, హెచ్‌ఎంగా సాహిత్య, ఉపాధ్యాయులుగా ప్రవర్థిని, లాస్య, శ్రీవాణి, పల్లవి, అభినవ్, ఉదయ్, భాను, పిఈటిగా వంశీ, సహాయకుడుగా రిషిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి, హెచ్‌ఎం నర్రా రాంచంద్రారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.


స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించిన దృశ్యం



## ప్రతి విద్యార్థి ప్రయోజకులు కావాలి : ఎంఇవో

**చిన్నకోడూరు, మార్చి 7, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నప్పటి నుండే చక్కగా చదువుకొని తమ భవిష్యత్తు నిర్మించుకొని ప్రతి ఒక్కరూ ప్రయోజకులు కావాలని చిన్నకోడూరు మండల విద్యాధికారి సత్తు యాదరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల హెచ్‌ఎం లక్ష్మయ్య తదితరులు మాట్లాడారు. డిఈవోగా సిహెచ్ నవనీత్, ఎంఈవోగా డి.శ్రావణ్, కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పవన తనయ, హెచ్‌ఎంగా ఎం.ప్రసన్న వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, తిరుపతిరెడ్డి, కవిత, లత, రజిత, నవ్య, లావణ్య, రేణుక, రాములు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపాలన


స్వయంపాలన జరుపుకున్న విద్యార్థులు

**మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధనం చేశారు. డీఈఓగా హర్షవర్ధన్, ఎంఈఓగా శ్రీ, ప్రధానోపాధ్యాయులుగా సలోమితోపాటు ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు విధులు నిర్వహించారు. ఇందులో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, ఉపాధ్యాయులు విజయ, రామకృష్ణారెడ్డి, ఓంకార్ రాధాకృష్ణ, కనకారావు, సువర్ణ, అన్నపూర్ణ, కవిత, సంధ్య, మనీషా తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని యూసుఫ్‌ఖాన్ పల్లి-గంగాపూర్ గ్రామానికి చెందిన అబ్బసాని మల్లవ్వకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.24వేల చెక్కును శుక్రవారం తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ జగదీష్, నాయకులు బాలరాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, మార్చి 7, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన పత్రి రవి తల్లి ఇటీవల మరణించగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే గుగ్గిళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విశ్వోజు నాగభూషణం ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని మంచిగా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరపతి, దీటి రాజు, శేఖర్‌బాబు, కొంకటి సురేష్, చెప్పాల లింగయ్య, నాగుల నారాయణ, గుగ్గిళ్ల శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**కోహెడ, మార్చి 5, ప్రభాతవార్త :** చిన్ననాటి మిత్రుడు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మృతి చెందిన విషయం తెలిసి అతడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకున్నారు. ఈ మేరకు సేకరించిన మొత్తాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి మిత్రుడి భార్యకు బాండ్ పేపర్‌ను అందజేశారు. పూర్తి వివరాలలోకి వెళ్తే... కోహెడలోని గురుకుల పాఠశాలలో 2000-2001వ సంవత్సరంలో పదవతరగతి పూర్తిచేసిన చిగురుమామిడి మండలం రేగొండ గ్రామానికి చెందిన చెంచల సంపత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్నేహితులు సేకరించిన రూ.1 లక్ష అతడి ఇద్దరు ఆడబిడ్డల పేర్లపై పోస్టు ఆఫీస్ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్‌ను కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ఎడ్ల రమేష్, కనకం రమేష్, ఆరే కిషోర్, వేల్పుల మహేష్‌బాబు, బందెల అజయ్, వేముల శ్రీనివాస్, సంపత్, అనిల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పద్మశాలీల మహాసభను జయప్రదం చేయాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

హైదరాబాద్‌లో ఈనెల 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన 17వ పద్మశాలీల మహాసభను జయప్రదం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాసభకు 8 రాష్ట్రాలలోని పద్మశాలి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరువుతున్నట్లు తెలిపారు. పద్మశాలీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు ఇటీవల నిర్వహించిన బిసి కులగణనలో పద్మశాలీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వంలోని పెద్దలు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని సుమారు 50 లక్షల మంది జనాభా ఉన్న పద్మశాలీలను కేవలం 8 శాతంగా చూపించడం సరికాదన్నారు. రాబోయే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు టిక్కెట్లు కేటాయించి రాజకీయ ఎదుగుదలకు తోడ్పటు అందించాలన్నారు. పద్మశాలీలను పట్టించుకొని పార్టీలకు గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో పద్మశాలీ సంఘం ప్రతినిధులు బూర మల్లేశం, జోగు బిక్షపతి, ముదిగొండ శ్రీనివాస్, గాజుల భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన


నాగపురిలో సిసి రోడ్డు నిరా ్మణ శంకుస్థాపన చేస్తున్న బిఆర్‌ఎస్ నేతలు

**చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త :** మండలంలోని నాగపురి, ముస్త్యాల గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు బీఆర్‌ఎస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఎంజిఎస్‌ఆర్ఈజిఎస్ నిధులు, కాన్‌సెన్సీ రూరల్ రోడ్స్ కింద పది లక్షల నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిపి వుల్లంపల్లి కర్ణాకర్ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న జననాయకుడికి ధన్యవాదాలు తెలిపారు. అడిగిన వెంటనే కాదనకుండా జనగామ నియోజకవర్గ ప్రజలను ఆదుకుంటున్నాడని తెలిపారు. కార్యక్రమంలో నాగపురి గ్రామ మాజీ సర్పంచ్ కర్ణాకర్, ముస్త్యాల మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పోతిరెడ్డిపల్లి గ్రామంలో...**


సిసి రోడ్డు నిరా ్మణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జింకల పర్వతాలు

**చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ సిసి రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో ఎంజిఎస్‌ఆర్ఈజిఎస్ నిధులు రూ. 4 లక్షలు మంజూరయ్యాయని పర్వతాలు తెలిపారు. ఎమ్మెల్యే పల్లా సహాయ, సహకారాలతో గ్రామాలన్ని మరింత అభివృద్ధి జరుగుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గర్నెపల్లి చంద్రం, రాజబాబు, నవీన్, శ్రీనివాస్, వినోద్, నరసింహారెడ్డి, దయానందం, కొక్కొండ రవీందర్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త :** మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని ఒక ఏడాదిలోపే అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రమంతా మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పూర్మ ఆగంరెడ్డి, మంజ మల్లేశం, కొమ్మురవి, దాసరి శ్రీకాంత్, మెరుగు కృష్ణ, బందిగా రాకేష్ కృష్ణ, అందె నానిబాబు, కర్క సంతోష్‌రెడ్డి, బాలరాజు, బండారు కనకయ్య, ఆకుల రాజు, మేడిచెల్మి రాకేష్ తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలి


మున్సిపల్ మాజీ చైర్మన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, మార్చి7, ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాలలో ముందుడాలని ధర్మవీర యోగా శిక్షణ శిభిరం శిక్షకురాలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని యోగా శిక్షణ శిభిరంలో హుస్నాబాద్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్నతో పాటు మహిళలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఏరంగంలో తగ్గకుండా ఉండాలని ముందుడాలని ముఖ్యంగా రాజకీయాలవైపు ఆసక్తి చూపాలన్నారు. మహిళల గౌరవం కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వాల సుప్రజ, రమాదేవి ఉన్నారు.

## మహిళ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**చిన్నకోడూరు, మార్చి 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చంద్లాపూర్ ప్రాథమికనపాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవంసందర్భంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిపిసి చైర్మన్ భారతి, ఉపాధ్యాయులు రేఖ, ప్రభావతి, ఎఎన్ఎం, తిరుమల, అంగన్‌వాడీ టీచర్ల శాంత, జలజ, అరుణ, ఆశావర్కర్లు సుగుణ, నీరజ, విజయలక్ష్మీ, ఆయాలు పోశవ్వ, నరసవ్వ, లక్ష్మీ, న్యాయవాది లావణ్యలను శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మారెడ్డి, సత్తయ్య, దేవదాసు, బాలస్వామి, విద్యాసాగర్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్తయ్య, పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

# కార్మికుల కనీస వేతనం నెలకు రూ.26 వేలు నిర్ణయించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అజ్జమర్రి మల్లేశం

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త:**

73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఏవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం మాట్లాడుతూ 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలని, డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ జీవోలను జనవరిలో విడుదల చేసినప్పటికి ఇప్పటివరకు ఇంకా సవరించలేదని విమర్శించారు. ఈ వేతనాల నిర్ణయం అశాస్త్రీయంగా ఉందని ఎద్దేవా చేశారు. పాత వి.డి.యేను ప్రస్తుతం పొందుతున్న వేతనంలో కలిపారే తప్ప, డ్రాఫ్ట్ జీవోలలో నయా పైసా కలపలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య సుమారు కోటి 20 లక్షల మందిలో వారి వేతనాలు ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుంచి 2012 మధ్య సవరణలు చేశారే తప్ప, 5 సంవత్సరాలకోకసారి సవరించాల్సిన జీవోలను 18 సంవత్సరాలు గడిచినప్పటికీ, సవరించలేదని వాపోయారు. 1957 సంవత్సరం 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ఐఎల్‌సి) డాక్టర్ అక్ట్రాయిడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనాల నిర్ణయానికి ప్రతిపాదికగా ఉండాలని ప్రభుత్వ యజమాన్యాలు, కార్మిక సంఘాలు ఆమోదించయన్నారు. రోజుకు కనీసం 2700 కిలో కాలరీల శక్తినిచ్చే ఆహారం కార్మికులు తీసుకోవాలని, ఇచ్చే కనీసవేతనంలో కుటుంబంలోని భార్యా, భర్త, ఇద్దరు పిల్లలు వినియోగానికి అయ్యే ఆహారం, ప్రతి యూనిట్‌కు 18 గజాల చొప్పున 72 గజాలు, దుస్తులు, 10 శాతం ఇంటి అద్దె, కనీస వేతనాలపై 20 శాతం, ఇంధన, విద్యుత్ ఖర్చులు కలిసి ఉండాలని 1992లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పై ఖర్చులతో పాటు, కరువు భత్యం కూడా ఇవ్వాల్సి ఉండగా, 25 శాతం వృద్ధాప్య, విద్య, వైద్యం, ఇతర ఖర్చులు కలిపి కనీస వేతనం నిర్ణహించాలని కూడా సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికీ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం యాజమాన్యాలకి అనుకూలంగా కనీస వేతనాలు ఏకపక్షంగా విడుదల చేసిందని, దీన్ని అన్ని కార్మిక సంఘాలు ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేశాయన్నారు. అభ్యంతరాలు ఇచ్చి కూడా సంవత్సరం గడిసినా జీవోలను సవరించి, కొత్త జీవోలు విడుదల చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలు ప్రతిపాదించిన సవరణలపై నిర్ణయం తీసుకుని, 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ లో డ్రాఫ్ట్ కనీస వేతనాలు జీవోలను సవరించాలని, కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని, ప్రధాన కార్మిక సంఘాలన్నింటికి ప్రాతినిధ్యం కల్పించాలని కనీస వేతనాల సలహా మండలికి కోరమని గుర్తు చేశారు. కావున ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో డ్రాఫ్ట్ కనీస వేతన జీవోలను సవరించాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు నిర్ణయించాలన్నారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, కోశాధికారి నర్సమ్మ, నాయకులు సంతోష్, నాగేందర్ రెడ్డి, అనిల్, అజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.


ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం, ఇతర నాయకులు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మొయినాబాద్, శుక్రవారం7, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలో కళ్యాణలక్ష్మి, శాధిముభారఖ్, చెక్కుల పంపిణి, శాధిముభారఖ్ 07, కళ్యాణలక్ష్మి చెక్కులు 91,మొయినాబాద్ మండలంలో 9811368 రూపాయల చెక్కులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేతులమీదుగా పంపిణిచేశారు,శుక్రవారంమండల అభివృద్ధికార్యాలయంలో ఈ కార్యాక్రమం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి హజరయ్యారు, వారు చెక్కుల పంపిణిచేసి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడి ఇంటికి ఇంటిపెద్దలా అండగా ఉంటుందని అన్నారు, అనంతరం మండలంలోని మోత్కూపల్లి గ్రామంలో సీఆర్,ఆర్ గ్ర్యాంట్ ఫండ్స్, నాలుగు లక్షల రూపాయలతో 80 మీటర్లు, ఎస్సీ కాలనీల్లో రోడ్డుకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్బంగా ఎస్సీ కాలనీల్లో రోడ్డు సమస్యతీరుతుందని, గ్రామస్తులు అన్నారు, ఈ కార్యాక్రమంలో టాపీసీసీ రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్, డిప్యూటి తహసీల్దార్ వినోద్‌కుమార్ గౌడ్, ఎంపీడివో సంధ్య, డీఈ విజయ్‌కుమార్, మోత్కూపల్లి రాములు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఫిరంగి భాస్కర్, మాజి ఎంపిటిసి రాంరెడ్డి, సహకార సంఘం చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, పాల్గొన్నారు,

### 18 నుంచి పురుషులు,మహిళల వాలీబాల్ పోటీలు

**తలకొండపల్లి మార్చి7 ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో ఈనెల 18న జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు వాలీబాల్ అసోసియేషన్ పిటి ప్రెసిడెంట్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి నేడు ఒకప్రకటనలో తెలిపారు. దేవునిపడకల్ గ్రామంలోగత18సంవత్స రాలుగాఈవాలీబాల్ పోటీలు నిర్వ హిస్తున్నామని, 19వ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఈనెల 18 నుంచి 19 వరకు నిర్వ హిస్తున్నందున ఆసక్తిగల యువతీ యువకులు 300 ఎంట్రీఫీజు రూపాయలతో పేర్లు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. గెలుపొందిన వారికి పురుషుల విభాగంలో 30 వేలు,20వేలు,10 వేలు, 5వేలు, చొప్పున బాలికల విభాగంలో20వేలు,10వేలు, 5వేలుచొప్పున ప్రత్యేక బహుమతులుగా15,వేలు10,వేలు,6వేలు,చొప్పున ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్దస్థాయిల్లోబహుమతులు అందజేయనున్నట్లు వారుతెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు9490010603,9441627451 నెంబర్ లకు సంప్రదించాలని వారు కోరారు.

### ఘనంగా మహిళా దినోత్సవం

**ఆమనగల్లు, మార్చి7, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థిక సాధికారికత సాధించినప్పుడే సమాజం వేగంగా అభివృద్ధి సాధిస్తుందని ప్రముఖ సమాజ సేవకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము అన్నారు. సమాజంలోని అనేక రంగాలలో స్త్రీలు పురుషులతో సమానంగా ధీటుగా రాణిస్తున్నారని వారిని వెన్నంటి ప్రోత్సహిస్తే తప్పకుండా విజయం సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాము తన సతీమణి పాపిశెట్టి శ్వేతతో కలిసి శ్రీసాయి ఆప్టికల్స్ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో పని చేస్తున్న మహిళలను ఆహ్వానించి వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక కేకు కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వేణు, మహిళలు ప్రణీత, అంజుమ్, హర్షియ, సుజాత, సంధ్య, అర్చన, అనూష, వేణు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### అన్ని దానాల్లో కెల్లా రక్త దానం మిన్న

**ఘట్‌కేసర్‌రూరల్, మార్చి 7, ప్రభాత వార్త:** దానాలలో కెల్లా రక్తదానం మిన్నయని అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ మల్లేశం అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని యూనివర్సిటీ డీన్ విజయ్‌కుమార్ పాల్గొని రిబ్బన్‌కత్తిరించి రక్తదానశిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ రక్తం దానం ఇవ్వడం ద్వారా ఒక జీవితాన్ని ఇవ్వగలుగుతామనిఅన్నారు. రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడగల్గినవారం అవుతామని అన్నారు. ప్రతి ఒక్కరు ఏలాంటి అపోహ లేకుండా రక్తదానం చేయాలని ప్రతివ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ సందర్భంగా దాదాపుగా 247 మంది రక్తాన్ని దానం చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్, నిర్మల్, ప్రోగ్రాం ఆఫీసర్ పురుషోత్తం, డిపార్టుమెంటుకోఆర్డినేటర్ బాలకృష్ణ, ఎఐ డిపార్టుమెంటు కో ఆర్డినేటర్ కోటేశ్వర్‌రావు, టి. నవీన్, టి. విద్యాసాగర్, సౌరబ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### బాలుడికి ఆర్థిక సహాయం అందించిన బిఎస్ఆర్

**తాండూరు టౌన్ మార్చి7,ప్రభాతవార్త :** యాలాల మండల సంగెం గ్రామానికి చెందిన భానుప్రియ శివకుమార్ దంపతులు బాబు మాస్టర్ వశిష్టఅరుదైన కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న బుయ్యని సరళశ్రీనివాస్ దంపతులు మానవతా దృక్పథంతో స్పందించి రూ.50వేల ఆర్థిక సహాయంగా అందజేశారు.

### ఎంఈఓ బాబు సింగ్ కు వీడ్కోలు

**ధారూరు, మార్చి7, ప్రభాతవార్త:** మండల విద్యాధికారిగా సేవలు అందించిన బాబు సింగ్ వికారాబాద్ ఉర్దూ మీడియం పాఠశాలకు బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని శుభంఫంక్షన్ హాల్లో ప్రస్తుతం మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పని చెప్పారు. అనంతరం ఆయనను పలువురుఉపాధ్యాయులుసన్మానించారు.ప్రధానోపాధ్యాయులు కడాల వెంకట చంద్రశేఖర్, రమేష్, బసిరెడ్డి ,పిఆర్‌టియు మండల అధ్యక్షులు శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అజయ్ కుమార్, టియుటిఎఫ్ అధ్యక్షులు భాస్కర్, రాజు, శ్రీ భారతి విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయులు యాదయ్య, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మండల ఎఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పోలేపల్లి ఎల్లమ్మ ఆలయానికి భక్తుల తాకిడి..

**దుద్యాల్, మార్చి7, ప్రభాతవార్త:** పోలేపల్లి ఎల్లమ్మ ఆలయానికి భక్తుల తాకిడి తగ్గలేదు. గత నెల 20 నుంచి 5 రోజులపాటు జరిగిన ఉత్సవాల్లో భక్తులు వేలాదిగా తరలివచ్చి దర్శించుకున్నారు.శుక్రవారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులుపెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక బోనాలు,కోడిపుంజులు,మేకపోతులను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. దేవాలయం పరిసర ప్రాంతమంతా భక్తులతో జాతర తరహాను తలపించింది.

**విరగ భూసిన మోదుగు పూలు..**

**దుద్యాల్, మార్చి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దుద్యాల, గౌరారం, లగచర్ల, హకీంపేట్, ఆలేడ్ గ్రామాల సమీపంలో మోదుగు పూత విరగభూసింది.మోదుగు పూతఎర్రగా పూసి చూపరులను ఆకట్టుకుంటుంది. అడవుల్లో రహదారులకు ఇరువైపులా ఆకులు రాలి మోడు బారిన మోదుగు చెట్లకు పూసిన పూలు కనువిందు చేస్తున్నాయి.

### లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**దౌల్తాబాద్,మార్చి7,ప్రభాతవార్త:**రాజీమార్గమే రాజమార్గంగా భావించి కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ శుక్రవారంరోజు ఒక ప్రకటనలో తెలిపారు.సంవత్సరాల తరబడి పరిష్కారంకోసం నిరీక్షిస్తున్న పలు కేసులలో కక్షిదారులైనటువంటి వారి కోసంనేడు అనగా శనివారంరోజు చేపట్టే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.దౌల్తాబాద్ మండలంలోని పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైనవారు రాజీ కావాలని భావిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై తెలిపారు.ఇట్టి లోక్ అదాలత్‌లో కొట్లాటల కేసులు,బార్యభర్తల కేసులు,అన్నతమ్ముల మధ్య పంచాయితీ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి మొదలగు కేసులను పరిష్కరించు కోవచ్చని,ఉచిత న్యాయ సేవాసంస్థఆధ్వర్యంలో లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి లోక్ అదాలత్‌ను దౌల్తాబాద్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

# మౌలిక వసతుల కల్పన కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



.సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు,మార్చి 7 ప్రభాత వార్త :** మౌలికవసతుల కల్పనతోనే గ్రామాలు శరవేగంగా అభివృద్ధికి నోచుకుంటాయని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గ్రామాలాభివృద్ధితో రాష్ట్రం పురోగతిసాధించి ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డతండా పంచాయతీ పరిధిలోని చాప్లా తండాలో మాజీ జడ్పీవైస్ చైర్మన్‌బాలాజీ సింగ్,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీఎంపీపీఅనిత విజయ్,మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డిలతో కలిసి శుక్రవారం కసిరెడ్డి నారాయణరెడ్డి రూ. 5లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డిమాట్లాడుతూరహదారుల నిర్మాణంతో గ్రామాల మధ్య సంబంధాలు పెరిగిఆప్రాంతాలు త్వరితగతిన అభివృద్ధికి నోచుకుంటాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు గ్రామాల అభివృద్ధికి పెద్దపీటవేస్తూ బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించారని, రాష్ట్రంలో మారు గ్రామాలు, తండాల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వ సహకారంతో కల్వకుర్తి నియోజక వర్గంను అన్నివిధాల అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొ న్నారు. ప్రస్తుత వేసవికాలంలో త్రాగునీటి సమస్య ఎదురు కాకుండా అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న గ్యారంటీ స్కీం పథకాలుపేద,మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తున్నాయని కొనియాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రజాపాలనను జీర్ణించుకోలేక విపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నాయని, విపక్షాల కుట్రలను ప్రజలు విశ్వసించడం లేదని, వాటిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అంతకుముందు మేడిగడ్డ శంకర్ కొండ గ్రామాల మధ్య రూ.3 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుపుకుంటున్న వంతెన పనులను ఎమ్మెల్యే కసిరెడ్డి పరిశీలించారు. పనులు నాణ్యతగా, వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోడ్పాటుతో కల్వకుర్తి నియోజకవర్గంలో సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలకు మోక్షం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు.అందులో భాగంగానే మేడిగడ్డ వంతెనతోపాటు,82కాలువ సమస్యకు పరిష్కారం, రైతులకు నష్టపరిహారంఅందజేసినట్లు ఎమ్మెల్యే అన్నారు. కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల 100 పడకల ఏరియా ఆసుపత్రితోపాటు కల్వకుర్తిలో మాతాశిశు సంరక్షణ కేంద్రం మంజూరయిందని తెలిపారు. ఆమనగల్లు, కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతంతో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ శ్రీనివాస్ రెడ్డి. ఏఈ అభిషేక్. ఎంపిఒ వినోద, మండల పార్టీ అధ్యక్షుడు తెలుగమల్ల జగన్. ఆమనగల్ పట్టణ అధ్యక్షుడు వస్పు మనయ్య. మంగ్లీ రాములు విజయ్ రాథోడ్, రాంజ్యా, మెకానిక్ బాబా, భాస్కర్, మల్లేష్,శంకర్,హరిలాల్, కిషన్,రాజ్ కుమార్, నరేష్, పాల్గొన్నారు

# బిసిలకు 42 శాతం చట్టబద్ధత కల్పించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ



తలకొండపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం

**తలకొండపల్లి మార్చి7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కుల గణనలో లెక్కించిన విధంగాబీసీకులాలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించేందుకు చట్టబద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ డిమాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలకేంద్రంలో బిసి సంక్షేమ సంఘంసభ్యులఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు మణికంఠ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను42 శాతంగా గుర్తించిందని ఇటీవల క్యాబినెట్ సమావేశంలో కూడా నిర్ణయం తీసుకున్నందున దానికి కట్టుబడి వారికి 42 శాతం మేరకు విద్య, ఉద్యోగ, రాజకీయ, రంగాలలో రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆయన సూచించారు. స్వాతంత్రం లభించి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు కూడా బిసిలను న్యాయం చేయలేదని,రాజకీయాలకు ఉపయోగించుకుని బిసిలను వాడుకుంటున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని బీసీలందరూ స్వార్థ రాజకీయ పార్టీలను వదిలి బిసిల హక్కుల కోసం పోరాడేందుకు ముందుకు రావాలని, తమ హక్కులను సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసే విధంగా పనిచేయాలని ఆయన తెలిపారు. దేశ జనాభాలో సగం మంది బీసీలు ఉన్నప్పటికీ వారికి బడ్జెట్లో సరిపోను నిధులు ఏ రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు గుర్తించడం లేదని అందుకు ప్రతి ఒక్క బీసీ కులాలకు చెందినవారు తమ హక్కులు సాధించుకునేందుకు ముందుకు రావాలని ఆయనసూచించారు. రాష్ట్రముఖ్యమంత్రిబిసి గణాంకాలు నిర్వహించి నప్పటికీవారికిమేలుచేసే విధంగా జనాభా నిష్పత్తి ప్రకారం అన్నిరంగాలలో వారికి సౌకర్యాలు కల్పించాలన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో సగం మంది బీసీలు ఉండవలసి ఉన్నప్పటికీ ఆ విధంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు? రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిసంవత్సరంనరసమయం గడుపుతున్నప్పటికీ బిసిలకు మేలుచేసే ఏఒక్కపనులుచేయడంలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా బీసీలందరూ ఐక్యమై వారి హక్కుల కోసం పోరాడాలని, రాబోయే రోజుల్లో మండల గ్రామ తాలూకా జిల్లా స్థాయిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచులు బక్కి కుమార్, శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్‌కటికలశేఖర్,విటల్,బాలరాజ్,పాండు,రాజు, తదితరులున్నారు.

### పదవ తరగతి ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

**కుల్కచర్ల,మార్చి7, ప్రభాతవార్త:** పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్, స్పెషల్ ఆఫీసర్ దేవి కిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువు పట్ల మక్కువ పెంచుకోవాలని,ఇష్టంగాచదివి అత్యధిక గణాంకాలు సాధించి కుటుంబానికి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. అనంతరంవిద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. వడ్డించి బియ్యం నాణ్యత పరీక్షించారు. నేడు జరగబోయే మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

### లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**దౌల్తాబాద్, మార్చి 7,ప్రభాతవార్త:**రాజీమార్గమే రాజమార్గంగా భావించి కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ శుక్రవారంరోజు ఒక ప్రకటనలో తెలిపారు.సంవత్సరాల తరబడి పరిష్కారంకోసం నిరీక్షిస్తున్న పలు కేసులలో కక్షిదారులైనటువంటి వారి కోసం నేడు అనగా శనివారంరోజు చేపట్టే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ఇట్టి లోక్ అదాలత్‌లో కొట్లాటల కేసులు,బార్యభర్తల కేసులు,అన్నతమ్ముల మధ్య పంచాయితీ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి మొదలగు కేసులను పరిష్కరించు కోవచ్చని,ఉచిత న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి లోక్ అదాలత్‌ను దౌల్తాబాద్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

### సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో బాధితులకు సెల్‌ఫోన్‌లు అందజేత

**కొడంగల్,మార్చి7 ప్రభాతవార్త:**పోగొట్టుకున్న సెల్‌ఫోన్ ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో 10 సెల్‌ఫోన్‌లనుఎస్సై జీవీ. సత్యనారాయణ అందజేశారు.ఎస్సై కథనంమేరకు.. కొడంగల్‌కుచెందిన చం ద్రశేఖర్,డి.రాజు,చెన్న కేశవులు,క స్తూర్‌పల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ అప్జల్,చిట్లపల్లి గ్రామానికి చెందిన బిచ్చప్ప,మైసమ్మతండాకు చెందిన శంకర్,రేగడిమైలారంకు చెందిన చైతన్య,ఐనాన్‌పల్లికి చెందిన నరి స్ములులతో పాటు మరో ఇద్దరు తమ సెల్‌ఫోన్‌లు పోయినట్లు బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లోఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.పోయిన సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో సెల్‌ఫోన్‌ను టాక్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం బాధితులకు అందించినట్లు తెలిపారు.

### మొక్కల సంరక్షణ అందరి భాద్యత

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 7,(ప్రభాతవార్త):** గ్రామాలలో మొక్కలను సంరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరు భాద్యతగా తీసుకోవాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల తదితర గ్రామాలలో మొక్కలను ఆయన పరిశీలించారు.రోడ్డుకు పక్కల మొక్కలను నీరు పట్టారు. ప్రతి శుక్రవారం, ఎంగళవారం రోజున తప్పని సరిగా మొక్కలకు నీరు అందించాలని వివరించారు. వేసవి కాలంలో మొక్కలను బతికించాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసి లక్ష్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

### అర్హులైన అందరికీ ఇళ్లు ఇవ్వాలి

**జిల్లెడుచౌదరిగూడ, మార్చి7,(ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో అర్హులైనవారందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రాలని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 142 సర్వేనెంబర్‌లో గల భూమిలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కృష్ణ, చిన్నయ్య, షబ్బీర్, లక్ష్మమ్మ, లింగం తదితరులు ఉన్నారు.

### సిసి రోడ్డు పనులు ప్రారంభం



**జిల్లెడుచౌదరిగూడ, మార్చి7,(ప్రభాతవార్త:** జిల్లెడుచౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్, ఎన్ఆర్ఈజిఎస్ నిధులద్వార మంజురు అయిన నిధులతో గ్రామంలోరోడ్డు, అంతర్గతమురుగు కాలువనిర్మాణంపనులు చేపట్టినట్లు ఆయనతెలిపారు. ప్రభుత్వంనుంచి విడుదల అవుతున్న నిధులను గ్రాస్తులుసద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు.మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, అంజనేయులు, సలీం, లింగంగౌడ్. శ్రీనివాస్. నందు,సుమన్,జంగయ్య,భాస్కర్ పాల్గొన్నారు.

# మహిళలకు అన్ని రంగాల్లో స్వేచ్ఛ,సమానత్వం రావాలి



**కీసర, మార్చి7, ప్రభాతవార్త:**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు జ్యోతి అన్నారు.శుక్రవారం నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రాములుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు సమున్నత గౌరవాన్ని ఇవ్వాలన్నారు. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ సమానత్వం ఉండాలన్నారు .అంతర్జాతీయ మహిళ దినోత్సవం నూతన సంవత్సరం లాంటిదని సరదాగా చిందులేసే సందర్భం కాదు అని ఈ రోజు మనం అనుభవిస్తున్న మెరుగైన జీవన ప్రమాణాలకు ఎందరెందరో బలి అయి త్యాగాలు చేశారో గుర్తు చేసుకునే సందర్భమని అన్నారు.ఇప్పటికి సమానత్వానికి నోచుకోని అభాగ్యుల కోసం మన వంతు కృషిగా ఎమి చేయగలమన్న ఆలోచనలకు పదును పెట్టాలన్నారు.స్త్రీలకు ఓటు హక్కులేని,ఆస్తిలేని కనీసం ఒంటినిండ గుడ్డలు కూడా కట్టుకోని అర్హత లేని అందరు తినగా మిగిలింది మాత్రమే తినాలన్న నిబంధన నుండి అన్ని రంగాల్లో రాణించే స్థాయికి చేరుకున్నారన్నారు. అమెరికాలో బట్టల మిల్లులో పనిచేసే యువత అగ్ని ప్రమాదంలో 146 మంది చనిపోయారని ఇది కనీస సౌకర్యాలు లేకపోవడం పని వత్తిడి వల్ల జరిగిందన్నారు.కనీస వేతనాలు లేక ఆకలితో చనిపోవడం కంటే పోరాడి చనిపోవడం మంచిదని పోరాడారన్నరు.వారు సాధించిన హక్కులు మనం అనుభవిస్తున్నామన్నారు.మనతెలంగాణాలో జరిగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ మనకు ఆదర్శమన్నారు.ప్రభుత్వ పాఠశాలలు ఉంటేనే ఆడపిల్లల చదువు ఉంటుందన్నారు.బడ్జెట్లో విద్యకి కేటాయింపులు తగ్గిస్తున్నారన్నారు.గ్రామీణ వలసలు తగ్గించడానికి ఉపాధి హామీ పథకం పెట్టారన్నారు.మహిళలకు కష్టాలను అధిగమించడానికి పని ప్రదేశంలో రక్షణ కల్పించాలన్నారు.ఉపాధ్యాయులు అరవింద్ కుమార్ రాజ్యలక్ష్మీ ,సుమతి,మాలోత్ నాయక్,రఘు,పాండు రంగారెడ్డి, వందన, వరమ్మ, సంధ్యారాణి,పద్మ,గాయత్రి,భారతి,లక్ష్మీ,సంజయ్,రాణి,కళావతి, రమా సత్యశ్రీ,గాయత్రి,సుమతి,కమల, విమల, వనిత, భారతి లక్ష్మీ, సంజయ్,

### మున్సిపల్‌లో ముమ్మరంగా ఆస్తిపన్ను వసూలు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 7, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌లో 9 కోట్ల 24లక్షల రూపాయల ఆస్తిపన్ను వసూలు చేసినట్లు మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.సాయిరాజ్ తెలిపారు. మున్సిపల్‌లో ఆస్తిపన్ను మొత్తం డిమాండ్ 17 కోట్ల 49 లక్షలుండగా అందులో 53 శాతం వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఆస్తిపన్ను వసూలుకు 12 బిల్ కలెక్టర్లతో పాటు వార్డు ఆఫీసర్లను నియమించి ప్రత్యే డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖారులోగా వందకు వందశాతం ఆస్తిపన్ను వసూలు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ప్రజలు సకాలంలో ఇంటిపన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పటునందించాలని కోరారు.

### ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులుగా మంచాల మహేందర్

**కీసర, మార్చి7, ప్రభాతవార్త:**కీసర మండల ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులుగా మంచాల మహేందర్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం కీసరగుట్టలో ఎంఆర్‌పిఎస్ నూతన అధ్యక్షుడి ఎన్నిక కోసం జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ మండల ఇంఛార్జి బుడిగె జగన్ మాదిగ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.మాజీ అధ్యక్షులు బక్కని కుమార్ ఉన్నత విద్య కోసం అధ్యక్ష పదవి నుండి తప్పుకున్నారు.దీంతో రాంపల్లి గ్రామానికి చెందిన మంచాల మహేందర్ మాదిగ మండల అధ్యక్షులుగా మంచాల మహేందర్‌ని నియమించారు.ఎంఆర్‌పిఎస్ ఉపాధ్యక్షులుగా తుడుం బాలరాజు,మహిళా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షురాలిగా నాగాయపల్లి సుజాతని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బక్కని కుమార్,మంచాల పెంటయ్య,కీసర మాదిగ ఎమ్మార్పీ ఉపాధ్యక్షులు తుడుం శ్రీనివాస్,కంచమీది సంతోష్,మండల ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్,మండల అధికార ప్రతినిధి గంగి ఆంజనేయులు,కార్యవర్గ సభ్యులు పొడవల్ల నది,మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మొరుగు రవీందర్,రాంపల్లి గ్రామ కమిటీ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు బందెల పరమేష్,ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్,ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగ్‌రావు,నీరుడు మధుబాబు,మీసాల శ్రీశైలం,కొమ్ము ఎల్లం,మంచాల రాహుల్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

### బిటిరోడ్డుపై నిర్లక్ష్యంగా ఇటాచీ నడిపిన డ్రైవర్

**నవాబుపేట మార్చి7,ప్రభాతవార్త :** బీటిరోడ్డుపై రోడ్డును పాడుచేసే వాహనాలు పడవకూడదని నిబంధనలను ప్రక్కన పెట్టి శుక్రవారం మండల పరిధిలోని పులుమామిడి బీటిరోడ్డుపైఇటాచినడపడంతోరోడ్డుపై బలమైన గీతలు పడ్డాయని గ్రామస్తులు తెలిపారు. అవి క్రమేపి లోతుగా మారి రోడ్డు పాడైయ్యే ప్రమాదం ఉన్నదనివారుఆందోళన వ్యక్తం చేశారు. పనిబంధనలకు విరుద్ధంగా బీటిరోడ్డుపై నిర్లక్ష్యంగా ఇటాచి నడిపించిన డ్రైవర్‌పై చర్యలు తీసురోవాలని వారు కోరారు.

### మల్టీ డిసిప్లీనరీ రిసెర్చ్ అండ్ స్టైనబుల్ డెవలపెంట్ కాన్ఫరెన్స్ ప్రారంభం

**మొయినాబాద్,మార్చి, శుక్రవారం7, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో ఉన్న కేజిరెడ్డి ఇంజనీరింగ్ కళశాలలో 2వ అంతర్జాతీయ మల్టీ డిసిప్లీనరీ రిసెర్చ్, అండ్ స్టైనబుల్ దవలపెంట్ కాన్ఫరెన్స్, 2వ అంతర్జాతీయ అంగీకృత పరిశోధన మరియు సుస్థిర అభివృద్ది సదస్సును టిజిఆసీ సహకారంతో శుక్రవారం కళశాలోని ఆడిటోరియంలో ఐసీఎంఈడి ప్రారంభించారు, ఈ కార్యాక్రమం మార్చి 7 నుండి 9వ తారీఖువరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారని సదస్సు కన్వీనర్ డా.ఎల్ జయహరి తెలిపారు,ఎ, డా.ఎస్ సాయిసత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పారిశ్రామిక రంగాల్లో సమతుల్యతను సాధించాలన్నారు, డా.ఎల్. శ్రీనివాస రెడ్డి అరిస్టాటిల్ పిజి, కళశాల ప్రధానాచార్యులు ప్రధానంగా మీడియా సహకారం అందించారు, ఈ కార్యాక్రమంలో కళశాల డీన్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్దులు తధితరులు పాల్గోన్నారు.

### హోళీఫెయిత్‌లో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన

**ఘట్‌కేసర్, మార్చి 7, ప్రభాతవార్త:** విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని హోళీఫెయిత్ విద్యాసంస్థల కరస్పాండెంట్ దర్గా జితేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని హోళీఫెయిత్ స్కూల్‌లో శుక్రవారం 'సైన్ ఎక్స్‌పో' నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టుల నమునాలను ప్రదర్శించారు. కరస్పాండెంట్ ప్రదర్శనను తిలకించి యంగ్‌మాస్టర్స్ మైండ్స్ చేసిన అద్భుత వినూత్న పరికరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటడం, కార్బన్‌శుద్ధి, చమురు శుద్ధి పరిశ్రమ, మానవశరీరంలో రక్త ప్రసరణ, జీర్ణవ్యవస్థ, చంద్రయాన్-3, రెయిన్ డిడక్టర్, వాక్యూమ్‌క్లీనర్, మంకీ గన్, వాటర్ ఆలర్మ్, ఎర్త్ భూకంప అలారం, వ్యవసాయం ఏర్పడటం, పౌర, చంద్రగ్రహణం, గ్లోబల్‌వార్మింగ్, బయోగ్యాస్, కాలుష్యరకాలు, నీటిచక్రం, కిడ్నీ పనితీరు, రకతపరీక్ష ప్రచారం, గురుత్వాకర్షణ శక్తి తదితర అంశాలపై విద్యార్థులు నమునాలను చేసి ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ దర్గా సునీతారెడ్డి, వైఎస్ ప్రిన్సిపాల్ పర్హానాహసీన్, పాఠశాల ఇంచార్జ్ సయ్యద్ దుర్దానహసీన్, విద్యాప్రిన్సిపాల్ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

### విజ్ఞాన సముపార్జనకే విహార యాత్రలు

**బొంరాస్‌పేట్, మార్చి 7, ప్రభాతవార్త:** విద్యార్థులలో విజ్ఞాన సముపార్జనను పెంపొందించుటకై విద్యా విజ్ఞాన యాత్రలు దోహద పడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ అన్నాడు. అందులో ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్క్, తెలంగాణ సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, సాలార్జంగ్ మ్యూజియం, ట్యాంక్ బండ్, అమరవీరుల స్తూపం, ముచింతల్ లోని సమతామూర్తి తదితర సందర్శనీయ స్థలాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో విద్యార్థులతో కల్సి ఉపాధ్యాయ బృందం సందర్శించారు. ఈ విహార యాత్రలో బాకారం మల్లయ్య, చంద్రశేఖర్, ప్రశాంత్ కుమార్, అనిల్ కుమార్, నర్సింలు, గుంజా వెంకటయ్య, లక్ష్మణ్, సుశీల, బాలరాజ్, మాధవ్ రెడ్డి, అపర్ణ, మధుకర్ తదితరులు ఉన్నారు.

### మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**ఘట్‌కేసర్, మార్చి 7, ప్రభాతవార్త:** పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని హైకోర్టు న్యాయవాది కీర్తిఅనంత అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులుహజరైమహిళల సాధనలను గౌరవించడంతో పాటు లింగ సమానత్వాన్ని, మహిళా సాధికారతను ప్రోత్సహించేదిశగా చర్చలు చేశారు. హైకోర్టు న్యాయవాది కీర్తిఅనంత, ఆర్సీషియం కంపెనీహెడ్-టాలెంట్ మేనేజ్‌మెంట్ బిజినెస్ పార్టనర్ సుజితారావూరి, పెరిటాస్ ప్రైమ్‌ల్యాబ్స్ హెచ్ఆర్ బిజినెస్ పార్టనర్‌రిధిమాలు పాల్గొని మాట్లాడుతూ తమ జీవిత అనుభవాలను పంచుకొని విద్యార్థులను ఉత్తేజపరిచారు. కేపీఆర్ఐటీ స్ట్రాటజీ డైరక్టర్ కొమ్మూరి దివ్య,డైరక్టర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ రవీంద్ర ఏక్లార్కర్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ మహిళా సాధికారత ప్రాధాన్యతను విద్య,టెక్నాలజీ,ఉద్యోగరంగాలలోరాణించడానికిమార్గనిర్దేశం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఇంటరాక్టివ్ సేషన్లు,ప్యానల్‌డిస్కషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు.

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (మార్చి 7) :** మహిళలకు ఏదైనా సాధ్యమేనని కేశంపేట మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కాకతీయ టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమవుతుందని, వారు గృహిణి నుంచి అంతరిక్షంలో వ్యోమగామి వరకు ఏ బాధ్యతను అయినా విజయవంతంగా నిర్వహించగల సత్తా వారికి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

### ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా

**. నందిగామ మార్చి 7 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న నిరుపేద ముస్లిం సోదరులకు శుక్రవారం నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్ రంజాన్ తోఫా ( కిట్లు) అందజేశారు. సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న సదర్ శ్రీను ను ముస్లిం మత పెద్దలు ఆశీర్వదించారు.

### ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తాం

**షాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో రూ. 5లక్షలతో సిసి రోడ్డు పనులను జిల్లా గంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగుటి మధుసూదన్రెడ్డితో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసేం. దుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్దాల్ని గర్ ఏఎంసీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, చేవెళ్ల ఏఎంసి చైర్మన్ పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచులు జనార్‌వేరిన ఖాజానియాపటేల్, రవీందర్ నాయక్. నాయకులు సుభాన్ రెడ్డి, రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, బురాన్, శ్రీరాములు దస్తగిరి, చంద్రారెడ్డి, శేఖర్, రామస్వామి, జానీ, గౌరీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.